# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

40 - యేసు ప్రార్థించుట

(JESUS PRAYS)



సమర్పించినవారు



40 - యేసు ప్రార్థించుట

(JESUS PRAYS)

# 40 - యేసు ప్రార్థించుట (JESUS PRAYS)

*లూకా 22:39-44*

గెత్సేమనే వనములో యేసు ప్రార్థించుచున్న చిత్రమును ఎప్పుడైనా చూచితిరా? ఒలీవల కొండలలో ఉన్న గెత్సేమనే వనములో యేసు ఒంటరిగా ఉన్నాడు మరియు అక్కడ అంతా అంధకారముగా ఉన్నది. ఆయన పరలోకమందు ఉన్న తన తండ్రితో మాట్లాడుచున్నాడు. యేసు ఎంతో విచారముగా ఉన్నాడు. కారణమేమనగా కొంతమంది చెడ్డమనుష్యులు వచ్చి తనను బంధించి తీసుకొని వెళ్ళి శిలువకు మేకులతో కొట్టుదురని, తరువాత తాను చనిపోవుదునని ప్రభువు ఎరిగియున్నాడు. ఏ మనుష్యుడు కూడా ఇలాంటి బాధను అనుభవించి చనిపోవుటకు ఇష్టపడడు. అదేవిధంగా యేసుకూడా ఈ విధమైన బాధను అనుభవించి మరణించుటకు ఇష్టపడలేదు. అందుకే అటువంటి మరణమునుండి తనను తప్పించమని దేవుని అడిగినాడు కాని అది దేవుని చిత్తమైనే జరిగించమని కోరాడు. "నాచిత్తము కాదు నీ (దేవునియొక్క) చిత్తమే జరిగించుము," అని యేసు ప్రార్థించాడు. యేసు ప్రజలందరి కొరకు చనిపోవుట దేవుని చిత్తమై యున్నది. యేసు ప్రార్థించు సమయములో దేవుడు పరలోకమునుండి దేవదూతను పంపించి యేసుకు కావలసిన బలమును ఇచ్చాడు. ఆ చెడ్డమనుష్యులు తనను చంపుటకు యేసు అనుమతిని ఇచ్చాడు. నీకొరకు నాకొరకు చనిపోవుటకు ఆయన ఎంతో సంతోషించాడు.

ప్రార్థన

యేసూ! ఎలా ప్రార్థించాలో మాకు నేర్పించినందులకు వందనములు. మేము జీవించునంత కాలము మేము ప్రార్థించుచు ఉండుటకు సహాయము చేయుము. యేసునామములో ప్రార్థించుచున్నాము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

2 తిమోతి 4:18 "ప్రభువు ప్రతి దుష్కార్యమునుండి నన్ను తప్పించి తన పరలోకరాజ్యమునకు చేరునట్లు నన్ను రక్షించును. యుగయుగము ఆయనకు మహిమకలుగును గాక."

# కుందేలు



తన ముఖమును కడుగుకొనుచున్న కుందేలును నీవు ఎప్పుడైనా చూశావా? అది తన ముందు కాళ్ళ పంజాలతో తడిచేసుకొని తన ముఖమంతా మరియు చెవులను రుద్దుకొనును. ఈ విధంగా చేస్తునప్పుడు అది ప్రార్థన చేస్తున్నట్లుగా కనబడును.

# కీర్తనలు18:1-6

1 “యెహోవా, నా బలమా నేను నిన్ను ప్రేమిస్తు
న్నాను!” అతడీలాగన్నాడు..
2 యెహోవా నా బండ, నా కోట, నా రక్షకుడు.
నా దేవుడే ఆ బండ. నేను ఆశ్రయంకోసం ఆయన
యొద్దకు పరుగెత్తుతాను. దేవుడు నా డాలు,
ఆయనే శక్తి నన్ను రక్షిస్తాడు. ఎత్తైన కొండలలో
యెహోవా నా దాగుకొను స్థలము.
3 యెహోవాకు నేను మొరపెడ్తాను. యెహోవా
స్తుతించబడుటకు అర్హుడు మరియు నా శత్రువుల
బారినుండి నేను రక్షించబడుతాను.
4-5 నా శత్రువులు నా యెదుట ఎన్నో ఉచ్చులు
పెట్టారు. మరణకరమైన ఉచ్చులు నా యెదుట
ఉన్నాయి. మరణపాశాలు నా చుట్టూరా చుట్టబడి
ఉన్నాయి. నాశనకరమైన వరదనీళ్లు నన్ను భయ
పెడుతున్నాయి. మరణపాశాలు అన్నీ చుట్టూరా
ఉన్నాయి.
6 చిక్కుల్లో పడి, నేను సహాయం కోసం యెహో
వాకు మొరపెట్టాను. నేను నా దేవుని ప్రార్థించాను.
దేవుడు తన పవిత్ర స్థలం నుండి నా ప్రార్థన
విన్నాడు. సహాయంకోసం నేను చేసిన ప్రార్థనలు
ఆయన విన్నాడు.

Translated by CLCI Bible College - Nidubrolu